క్లుప్తంగా

పార్టీ విజయానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్ తెలిపారు. మండలంలోని తోలేరు ,పంజా వేమవరం, కొణితివాడ గ్రామాల్లోని ముఖ్య నాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో పాల్గొని గురువారం ఆయన మాట్లాడారు. నవరత్నాల పేరుతో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున గ్రామాల్లో జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కొనసాగిందన్నారు రాబోయే రోజుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ గోలగాని సత్యనారాయణ, అండలూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు చవాకుల సత్యనారాయణ మూర్తి ,పంజా జానకి రామయ్య, కోడే అప్పారావు, నాగరాజు వెంకట శ్రీనివాస రాజు, మండపాక రాము, కడలి శ్రీరాములు, పంజా శ్రీనివాసు, పంజా సురేష్, బీశెట్టి కోటేశ్వరరావు, కడలి శ్రీనివాసు, మేక శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్యామల

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భీమవరం ప్రాంతంలో ప్రధాన కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరడంతో భీమవరం అన్నపూర్ణ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ వాటర్ ట్యాంక్ వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ శ్యామల అన్నారు. ఈ మేరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం బుధవారం మార్కెట్లో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్యామల, ఏమ్ ఈ శ్రీనాథ్, డిఈ నారాయణరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణ అన్నదాన ట్రస్ట్ కార్యనిర్వాహకులు తమిరి శరత్ మాట్లాడుతూ వేసవికాలం పేదల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ చలివేంద్రం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నామని ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవికాలంలో వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సైన్స్ ఎగ్జిబిషన్స్‌తో విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు



భీమవరం ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న దృశ్యం

భీమవరం: విద్యార్థుల్లో వినూత్న ఆలోచన శక్తిని రేకెత్తించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్స్ ఎంతగానో దోహదపడతాయని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు అన్నారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ టెక్నికల్ సైన్స్ ఎగ్జిబిషన్ గురువారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు నిరంతరం నూతన అన్వేషణలపై దృష్టి సారిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. గత కొన్నేళ్లుగా తమ కళాశాల ఆధ్వర్యంలో ప్రజ్ఞ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్‌ను చినఅమిరం, భీమవరం ఝాన్సీలక్ష్మీబాయి ఉన్నత పాఠశాల, విజ్ఞాన భారతి పాఠశాలల విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ప్రొఫెసర్స్ కె బ్రహ్మరాజు, వీకె విశ్వనాథరాజు పి రామ్మూర్తి రాజు, ఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

9న ఉగాది కవి సమ్మేళనం



భీమవరంలో ఉగాది కవి సమ్మేళనం బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం: శ్రీక్రోధి నామ సంవత్సరం ఈనెల 9వ తేదీన ప్రారంభం సందర్భంగా భీమవరం మహిషాసురమర్దిని భీమేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీరామరాజు భూషణ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి వెంకట్రామరాజు, రాయప్రోలు భగవాన్, భట్టిప్రోలు శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఉగాది సమ్మేళనం బ్రోచర్ ఆవిష్కరించారు.

మండుటెండలో విలవిల్లాడిన పండుటాకులు

- పింఛన్ల కోసం పడరాని పాట్లు
- సచివాలయాల వద్ద వృద్ధుల క్యూ

ఆకివీడు: నెలనెలా అందించే సామాజిక పింఛన్లను వలంటీర్ల ద్వారా కాకుండా సచివాలయాల వద్ద పంపిణీ చేస్తుండడంతో వృద్ధులు అవస్థలు పడుతున్నారు. అన్ని సచివాలయాల వద్ద సిబ్బందితో కార్యాలయం వద్ద గురువారం పంపిణీ చేయడంతో పలువురు వృద్ధులతో పాటు పింఛన్ లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సచివాలయాలకు నడిచి వెళ్లడం, తిరిగి రావడంతో ఇంటికి వచ్చేసరికి పలువురు సొమ్మసిల్లిపడిపోయారు. సచివాలయాల వద్ద ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి పింఛన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ వేడి గాలులకు తట్టుకోలేకపోయారు. గత ఐదేళ్లుగా ఇళ్ల వద్దే ఉండి తెల్లవారకముందే నీడ పట్టున పింఛన్లు తీసుకుంటున్న వృద్ధులకు, దివ్యాంగులకు సచివాలయాల వద్దకు వెళ్లాలంటేనే భయపడిపోయారు. కర్ర సాయంతో కొంతమంది, తోడు తీసుకుని మరికొంత మంది కార్యాలయాలకు చేరుకుని పింఛన్ సొమ్మును పొందారు. స్థానిక మాదివాడలోనూ, దుంపగడప, చెరుకుమిల్లి, సిద్ధాపురంతో పాటు పలు సచివాలయాల వద్ద తెల్లవారుజాము నుంచే లబ్ధిదారులు పడుగాపులు పడ్డారు.



ఆకివీడు: చెరుకుమిల్లి గ్రామంలో పింఛన్ల కోసం అవ్వాతాతల పాట్లు



ఆకివీడు: సిద్ధాపురం గ్రామంలో పింఛన్ల కోసం వేచి ఉన్న లబ్ధిదారులు

కాళ్లలో..

కాళ్ల: తెలుగుదేశం పార్టీ చేసిన నిర్వాహకం వల్ల పింఛన్‌దారులకు పడిగాపులు తప్పలేదు. ప్రతి నెలా 1న తెల్లవారుజామునే ఇంటికి వచ్చి పింఛన్లు అందించడం వల్ల ఇప్పటివరకు అవతాతలకు, వద్ధులకు ఇబ్బంది లేకుండా ఉండేది. కానీ చంద్రబాబు వర్గం వలంటీర్లు పించన్ అందించడానికి వీలు లేదంటూ కోర్టుకు వెళ్లడంతో పాటు ఎన్నికల కమిషన్ వద్ద ఫిర్యాదు చేయడం వల్ల సచివాలయాల వద్దే పింఛన్లను పంపిణీ చేస్తున్నారు. గురువారం కాళ్ల మండలంలో అన్ని సచివాలయాల వద్ద పింఛన్లను పంపిణీ చేశారు. చాలా మంది సుగర్, బీపీలతో బాధపడడం వల్ల సచివాలయానికి వచ్చి పింఛన్ తీసుకునేందుకు అవస్థలు పడ్డారు. కాళ్ల మండలం అన్ని గ్రామాల్లోనూ సచివాలయాల వద్ద అధికారులు టెంట్లు ఏర్పాటు చేశారు.

సచివాలయాల వద్ద పింఛన్ల పంపిణీ

వీరవాసరం: మండల వ్యాప్తంగా సచివాలయాల వద్ద పింఛన్ల కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులంతా గ్రామ సచివాలయాలకు రావడానికి నానా అవస్థలు పడుతున్నారు. ఎండ వేడిమి తాళలేక వృద్ధులు, వితంతువులు నానా అగచాట్లు పడుతున్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు ఉంటే తమ ఇంటికి పింఛన్లు తీసుకువచ్చే వారిని లబ్ధిదారులు వాపోతున్నారు. పింఛన్ల కోసం గ్రామ సచివాలయాల వద్దకు వెళ్లడం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఎప్పటి వరకు 60శాతం పింఛన్లు అందజేశామని ఎంపీడీవో తెలిపారు.



వీరవాసరం: పింఛన్లు తీసుకుంటున్న వృద్ధులు



కాళ్ల: దొడ్డనపూడి గ్రామంలో పింఛన్ పొందేందుకు పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు



ఆకివీడు: పింఛన్ పొందేందుకు పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు

అందరి మంచి కోరే జగన్‌ను ఆదరించండి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: కులమతాలు, పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, అందరీ మంచిని కోరే జగనన్నను రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని తాడేరు గ్రామంలో గురువారం రాత్రి పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని గత 58 నెలల్లో 99 శాతం అమలు చేసి రాజకీయాలంటే ప్రజలకు విశ్వసనీయత నెలకొల్పారన్నారు. కరోనా సమయంలో దేశంలో పలు రాష్ట్రాలు ఆర్థికభారంతో సతమతం అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా చర్యలు చేపట్టారన్నారు. గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి 11 మంది వివిధ శాఖల ఉద్యోగులను నియమించి ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలకు ఇంటిముంగటకే అందజేసిన ఘనత సీఎం జగనన్నకు దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిని డీబీటీ ద్వారా అవినీతి అక్రమాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. 2014లో చంద్రబాబు ఎన్నికల సమయంలో నెరవేరని 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. మళ్లీ చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమితో ప్రజలను ఏమార్చేందుకు హామీలు ఇస్తున్నారని మళ్లీ చంద్రబాబును నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా శాశ్వత ప్రతిపాదికన మరిన్ని అభివృద్ధి పనులు జరగాలంటే ప్రజలు తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించేలా పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, బండి శక్తీశ్వరసాంబమూర్తి, శిరిగినీడి ప్రసాద్, గూడపాటి పెద్దిరాజు, మల్లిపూడి సూర్యారావు, సంబలదీవి వినాయక్, మల్లంపల్లి జోబాబు, చిల్లే శ్యాంబాబు, వింజమూరు శ్యాంబాబు, బేతపూడి లోకేశ్వరరావు, నామన నాని తదితరులు పాల్గొన్నారు.



తాడేరులో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వెంపలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీ శ్రీరామరక్ష అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని వెంప, శ్రీరామపురం, బేతపూడి, తుందుర్రు గ్రామాల్లో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వెంపలో గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి కృష్ణంరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన సాగించారన్నారు. రాష్ట్ర ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని తెలిపారు. చంద్రబాబు 2014లో నెరవేరని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, మండల కన్వీనర్ తిరుమాని ఏడకొండలు, సొసైటీ త్రి సభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు, దాట్ల శ్రీనివాసరాజు, కలిదిండి ఫణిరాజు, కొట్టి కుటుంబరావు, సర్పంచ్ ఆరేటి అబ్బులు, జడ్డు తాతాలు, కలిదిండి సోమసుందరరాజు, దాట్ల శ్రీనివాసరాజు, కలిదిండి అప్పలరాజు, సానబోయిన సత్యనారాయణ, పెచ్చెట్టి రాము, గూడూరి బాలకృష్ణ, పెన్మెత్స ఫణికుమార్ రాజు, ఇంజేటి ప్రభాకర్, భూపతి భీమరాజు, బండి రాజు, తన్నేటి దాసు, ఉప్పల వాసు, ఏదూరి వెంకటేశ్వర రావు, కొప్పాడి పెద్దిరాజు, తిరుమల ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఆగని వలంటీర్ల రాజీనామాలు



ఉండి: పాందువ్వలో రాజీనామా చేస్తున్న వలంటీర్లు



ఆకివీడు: ఎంపీడీఓకు రాజీనామా పత్రాల్ని అందజేసిన వలంటీర్లు

ఉండి: టీడీపీ, జనసేన నాయకుల వేధింపులు భరించలేకపోతున్నామని, ఇంటి నుంచి తాము బయటకు వెళ్తే టీడీపీ నాయకులు మేమేదో చేసేస్తున్నామని వారంతా మాకదలికలపై నిఘా ఉంచడం దారుణమని వలంటీర్లు వాపోతున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి కోసం తామేమి చేయాల్సిన అవసరం లేదని, ఆయనకు ఏది కావాలో అది ప్రజలే చేస్తారు అని ఉండి మండలం పాందువ్వ గ్రామానికి చెందిన వలంటీర్‌లు అన్నారు. గురువారం ఉదయం గ్రామానికి చెందిన గొంతే హరీష్, నేతల ప్రదీప్, తాంద్ర పాపాయమ్మ, మామిడిశెట్టి అనురాధ తదితర వలంటీర్ల తమ విధులకు రాజీనామా చేశారు. సేవ చేసేందుకే వలంటీర్లుగా విధులు నిర్వర్తిస్తున్నామని, కానీ ప్రతిపక్షాలు కనీసం వృద్ధులకు పింఛన్లు కూడా అందించనివ్వకుండా వేధిస్తున్నారని వాపోయారు. టీడీపీ, జనసేన నాయకుల ఆగడాలను భరించలేక తాము రాజీనామా చేస్తున్నామని పేర్కొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన మాపై రాజకీయ కక్షతో సాధింపులను భరించలేక వలంటీర్ పదవికి రాజీనామా చేస్తున్నామని పలువురు వలంటీర్లు చెప్పారు. స్థానిక 2,3 వార్డుల్లోని ఐదుగురు వలంటీర్లు గురువారం రాజీనామా పత్రాల్ని ఎంపీడీఓ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు తమ ఇంటి వద్ద విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు కావాలని వలంటీర్ల సేవల్ని టార్గెట్ చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలవలేమనే ఉద్దేశంతోనే వలంటీర్లపై బురదజల్లి సేవలకు అడ్డుపడుతున్నారని చెప్పారు రాజీనామా చేసిన వలంటీర్లలో 2వ వార్డు వలంటీర్లు అరసాడ కళ్యాణి, బాలి భార్గవి, ఉన్నమట్ల పనీషా, 3వ వార్డు వలంటీర్లు పిట్టా చాందినీ, బుంగా విజయరాణి పాల్గొన్నారు. ఉన్నారు.

మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే

పాలకోడేరు: రాష్ట్రంలో మళ్లీ ఏర్పడేది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని డీసీసీబీ చైర్మన్, ఉండి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు. గురువారం మోగల్లు లో పెన్మత్స వెంకట్రాజు(బాబు), నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, రైతులతో పాటు ఉద్యోగస్తులకు కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మేలు జరిగిందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల వారికి గౌరవం దక్కాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకు ప్రయోజనం కలిగే విధంగా రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు ఎరువులతో పాటు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కూడా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా జరిగిందన్నారు. ప్రభుత్వం గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి మళ్లీ ఓటు వేయాలని అభ్యర్థించారు.



మోగల్లులో ఓట్లను అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు

పక్కాగా వాహనాల తనిఖీలు

ఉండి: సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా మండలంలో నిర్వహిస్తున్న విధుల్లో భాగంగా వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తున్నట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఈఓపీఆర్‌డీ రెడ్డి, ఏఎస్సై ఆకురాతి సూర్యనారాయణ తెలిపారు. ఉండి సెంటర్‌లో వాహనాల తనిఖీ చేశారు.



ఉండిలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్

సంక్షేమ, అభివృద్ధి ప్రదాతకు పట్టం కట్టాలి



పెద అమీరం పార్టీ కార్యాలయంలో పాలకోడేరు మండల బూత్ కమిటీలతో మాట్లాడుతున్న శ్రీలక్ష్మి



ఫ్యాన్ గుర్తును చూపిస్తూ నినాదాలు చేస్తున్న పరిశీలకురాలు శ్రీలక్ష్మి, పార్టీ నాయకులు

కాళ్ల: రాష్ట్ర ప్రజలను సంక్షేమ అభివృద్ధిలో పథంలో నడిపిస్తూ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని నియోజకవర్గ పరిశీలకురాలు పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. కాళ్ల మండలం పెద అమీరం పార్టీ క్యాంప్ కార్యాలయంలో పాలకోడేరు మండల బూత్ కమిటీల సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ళ శ్రీ లక్ష్మి మాట్లాడుతూ ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పీవీఎల్ నరసింహారాజు, నర్సాపురం ఎంపీగా గూడూరి ఉమాబాల గెలుపు కోసం బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడాలని దిశా నిర్దేశం చేసారు. బూత్‌లలో ఉన్న ఓటర్లపై అవగాహన పెంచుకుని జగనన్న ప్రభుత్వంలో వారి కుటుంబానికి కలిగిన మేలులను వారికి వివరించాలని తెలిపారు. బూత్ లెవెల్ లో ఉన్న ప్రజలను మన ఓటర్లుగా మలుచుకోవాలని సూచనలు చేశారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ ఈ విధంగా సంక్షేమ అభివృద్ధి జరగలేదని ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జి .ధనంజయ, కటిక శ్రీదేవి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయాల్లో పీవీఎల్ ప్రత్యేక పూజలు



పెద అమిరంలో పీవీఎల్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కాళ్ల: మండలంలోని పెదఅమిరం, ఏలూరు పాడు గ్రామాల్లోని శ్రీ పల్లాలమ్మ అమ్మవారి, ఎల్లమ్మ, కొండ్లమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల విగ్రహ, ద్వార పాలక, ఆలయ శిఖర, ధ్వజ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం గురువారం వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా ఆలయల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రతిష్ఠ కార్యక్రమల్లో పెద అమిరం, ఏలూరుపాడు, చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తుల హాజరయ్యారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు వేగేశ్న జయ రామకృష్ణంరాజు, గ్రామ పెద్దలు కోరా రామ్మూర్తి, ఉప సర్పంచ్ జవ్వాది కిషోర్, సత్యనారాయణ, నడింపల్లి సుబ్బరాజు, దాట్ల శ్రీనివాస్ రాజు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నాపరపు రాంబాబు, పడమటి సుబ్బయ్య పాల్గొన్నారు.

పాలియేటివ్ కేర్ సెంటర్‌కు అనుమతి మంజూరు

భీమవరం (ప్రకాశంచౌక్):దీర్ఘకాలిక వ్యాధులతో వృద్ధాప్యంలో క్యాన్సర్ వంటి వ్యాధిగ్రస్తుల కోసం భీమవరం సెయింట్ ఆస్పత్రిలో పాలియేటివ్ కేర్ సెంటర్‌కు అనుమతి మంజూరు అయ్యాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ సిస్టర్ మేరీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితా తెలిపారు. గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా మహేశ్వరరావును వారు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అజిత, తదితరులు

భీమవరం: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత తెలిపారు. జిల్లాలోని డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా అంకితభావంతో పని చేద్దామన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు అనుగుణంగా ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు, పశ్చిమ గోదావరి జిల్లా అదనపు ఎస్పీ ఎ.టి.వి రవికుమార్, డీఎస్పీలు మూర్తి, వి.నారాయణ స్వామి రెడ్డి, డీఎస్పీ జి.శ్రీనివాస రావు, ఎం .సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



సిద్ధాపురంలో ప్రచారం చేస్తున్న పీవీఎల్ సోదరుడు గోపాలకృష్ణంరాజు

ఆకివీడు: మేమంతా జగనన్నకు భరోసాగా ఉంటామని, ఫ్యాన్ క్రిందే హాయిగా జీవిస్తున్నామంటూ పలువురు మహిళలు వైఎస్సార్‌సీ పీ అభ్యర్థి పీవీఎల్.నర్శింహరాజుకు మద్దతుగా ఆయన సోదరుడు గోపాలకృష్ణంరాజుకు భరోసా కల్పించారు. మండలంలోని సిద్ధాపురం గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు మహిళలు ఆదరణ చూస్తుంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఉండిలో కచ్చితంగా వైఎస్సార్‌సీపీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కూడా అవ్వాతాతలకు, వితంతు, వికలాంగులకు ఫించన్లు దక్కనివ్వకుండా చేసే ప్రయత్నం చేసి భంగపడ్డారని గోపాలకృష్ణంరాజు ఆరోపించారు. చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాల్ని పోగొట్టుకున్నట్లేనన్నారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి, ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణ కుమారి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కిల్లి రామకృష్ణ, సర్పంచ్ చిగురుపాటి చిట్టిబాబు, ఉపసర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డుపల్లి రోహిణి, మంతెన సునీల్ వర్మ, రామచంద్రరాజు(సుఖి), బుజ్జిరాజు, జంపన సత్యనారాయణరాజు, గురువెల్లి రఘుప్రసాద్, తోట శివాజీ తదితరులు పాల్గన్నారు.

నూతన వంగడాల సాగు పరిశీలన



కుప్పనపూడిలో నూతన వంగడం పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ఆకివీడు: ఎంటీయూ 1293, 1273 వంగడాల మినీ కిట్ల సాగు అద్భుతంగా ఉందని కేవీకే శాస్త్రవేత్త ఎస్.మల్లికార్జునరావు చెప్పారు. మండలంలోని కుప్పనపూడి గ్రామంలో ఆదర్శ రైతు నంద్యాల చల్లారావు మినీ కిట్ల వంగడాలను సాగు చేశారు. రబీ పంటను పరిశీలించిన మార్టేరు, కేవీకే శాస్త్రవేత్తల బృందం సంతృప్తి వ్యక్తంచేశారు. శాస్త్రవేత్త మల్లికార్జునరావు మాట్లాడుతూ 120–122 రోజుల కాలపరిమితిలో పంట సాగు పూర్తి అవుతుందని చెప్పారు. దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని, గింజ పొడవు, సన్నం కలిగి ఉండడం వల్ల ప్రజలు భుజించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మార్టేరు శాస్త్రవేత్త, డాక్టర్ డీ. శ్రీనివాస్, కృష్ణాజీ, దయాళ్ ప్రసాద్, సునీత, వీ.వినయ్ లక్ష్మి, మండల వ్యవసాయాధికారిణి ఎమ్మార్పీ ప్రియాంక, లావణ్య, ఆదర్శ రైతు నంద్యాల చల్లారావు పాల్గొన్నారు.